# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

సోమవారం - 19 - అక్టోబర్ - 2026 : పేజీలు 12


## ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ



- జిల్లా ఎస్పీ పి.జగదీష్
- నామినేషన్ కేంద్రాల వద్ద పకడ్బందీ భద్రతా ఏర్పాట్ల పరిశీలన
- ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా అమలవ్వాలని సూచనలు

**అనంతపురం,అక్టోబర్ 18 మనంబ్యూరో :** అనంతపురం నగరంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో,

మిగతా 2లో

## లేపాక్షి పెద్ద చెరువు మట్టిపై ప్రైవేటు లేఔట్ల కన్ను!



- చెరువు మట్టిని లేఔట్ రహదారులకు తరలిస్తున్నారా?
- ప్రైవేటు లేఔట్లకు అనుమతులున్నాయా?
- మట్టి తరలింపునకు అనుమతులు ఇచ్చిందెవరు?

**లేపాక్షి, అక్టోబర్ 18, మనంన్యూస్:** లేఔట్లలో రహదారుల నిర్మాణానికి పెద్దఎత్తున చెరువు మట్టిని వినియోగిస్తున్నట్లు ఫొటోల్లో కనిపిస్తోంది. అయితే, ఈ లేఔట్లకు సంబంధిత శాఖల నుంచి చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయా? చెరువు పరిధిలోని మట్టిని తవ్వి తరలించేందుకు ఎవరు అనుమతి ఇచ్చారు? ప్రభుత్వ భూమి లేదా చెరువు భూమి నుంచి మట్టిని తరలిస్తున్నట్లయితే దానికి అనుసరించిన నిబంధనలు ఏమిటి? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

**అభివృద్ధి పేరుతో చెరువుల పరిరక్షణను విస్మరిస్తున్నారా?**

మిగతా 2లో



ఒకప్పుడు నీటితో కళకళలాడుతూ ప్రకృతి అందాలకు నిలయంగా ఉన్న లేపాక్షి జాతీయ రహదారిపై పెద్ద చెరువు సమీపంలోని ప్రాంతం ఇప్పుడు ప్రైవేటు లేఔట్ల నిర్మాణాలతో రూపురేఖలు మార్చుకుంటోంది. అభివృద్ధి పేరుతో చెరువుల పరిధిలోని మట్టిని ఇష్టారాజ్యంగా వినియోగిస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ ఎక్కడుందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.లేపాక్షి పెద్ద చెరువు ఎదురుగా జాతీయ రహదారి పక్కన కొత్తగా ప్రైవేటు లేఔట్లు అభివృద్ధి చేస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.

## అగ్ర నేతల డైరెక్షన్‌లో... కూటమి అభ్యర్థి

# "అజేష్" జోష్!

- నామినేషన్‌లో ఐక్యత చాటిన టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు
- ఓటుతో ఆశీర్వదించండి అనంత నగరాన్ని మహానగరంగా మారుద్దాం కూటమి అభ్యర్థి
- వైసీపీ పుకార్లకు ఈ భారీ ర్యాలీనే సమాధానం
- షాడో మేయర్ల పాలన వైసీపీకే సాధ్యం
- మంత్రి సత్య కుమార్..
- అభ్యర్థి గెలుపులో మూడు పార్టీలు కలిసి పనిచేస్తాయి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్
- 2024 మించిన స్ట్రైక్ రేటుతో గెలుపు తథ్యం ఎమ్మెల్యే దగ్గుపాటి
- డబల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యం ఎంపీ అంబికా
- స్పష్టమైన హామీలతో ప్రజల్లోకి కూటమి అభ్యర్థి ప్రచారానికి సన్నద్ధం



**అనంతపురం, అక్టోబర్ 18 మనం న్యూస్ :** సామాన్య కార్యకర్తలకు ప్రత్యక్ష ఎన్నికల్లో పదవులతో పెద్ద పీట వేసే ఏకైక పార్టీ కూటమి, భారతీయ జనతా పార్టీ అని మరోసారి తన ఎంపికతో నిరూపితమైందని అనంతపురం నగర పాలక సంస్థ కూటమి మేయర్ అభ్యర్థి అజేష్ బాబు తన అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో వైసిపి అగ్రకుల నేతలువారి బినామీలుగా మేయర్లను చేసుకుని పాలన సాగించే



మిగతా 2లో

# జడ్పీటీసీ పీఠం ఎవరికి..?



**ఆశావహుల్లో ఉత్కంఠ.. అభ్యర్థి ఎంపికపై రాజకీయ వర్గాల్లో చర్చ**

*మండలంలో జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం (జడ్పీటీసీ) ఎన్నికలపై రాజకీయ ఆసక్తి నెలకొంది. నల్లచెరువు జడ్పీటీసీ స్థానం ఓసీ జనరల్ కేటాయించడంతో తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేయాలని భావిస్తున్న ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది.పార్టీ నుంచి అవకాశం ఎవరికి దక్కుతుంది? సామాజిక, రాజకీయ సమీకరణాలు అభ్యర్థి ఎంపికలో ఎలాంటి పాత్ర పోషిస్తాయి? అనే అంశాలపై స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జడ్పీటీసీ స్థానం ప్రాధాన్యం సంతరించుకుంది.*

**నల్లచెరువు అక్టోబర్ 18 మనం న్యూస్:** మండల స్థాయిలో ప్రజల సమస్యలను జిల్లా పరిషత్ దృష్టికి తీసుకెళ్లడం, అభివృద్ధి పనుల కోసం నిధులు సమకూర్చేలా కృషి చేయడం వంటి అంశాల్లో జడ్పీటీసీ కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది.దీంతో ఈ పదవికి పోటీ చేయాలనుకునే నాయకులు తమ రాజకీయ అవకాశాలపై దృష్టి సారిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి జడ్పీటీసీ అభ్యర్థిగా అవకాశం దక్కించుకోవాలంటే పార్టీ పట్ల నిబద్ధత, గతంలో చేసిన సేవలు, గ్రామ స్థాయిలో ఉన్న పరిచయాలు, ప్రజలతో సంబంధాలు వంటి అంశాలు ప్రాధాన్యం సంతరించుకోనున్నాయి. మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు కూడా అభ్యర్థి ఎంపికపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే పార్టీ తరఫున ఎవరికి అవకాశం దక్కుతుందనే అంశంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.ఓసీ జనరల్ రిజర్వేషన్ నేపథ్యంలో వివిధ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు కూడా తమ రాజకీయ అవకాశాలను పరిశీలించే పరిస్థితి ఉంది.అయితే

మిగతా 6లో

## ఎన్నికలకు యంత్రాంగం సిద్ధం...

# నిబంధనల అమలే కీలకం!

- ప్రశాంత పోలింగ్‌కు పటిష్ట భద్రత.. సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా!
- అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి
- ఎన్నికల పరిశీలకులు పి.అరుణ్‌బాబు, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి, అక్టోబర్ 18, మనంన్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ప్రతి దశను అప్రమత్తంగా పర్యవేక్షిస్తూ ముందుకు సాగాలని ఎన్నికల యంత్రాంగానికి ఉన్నతాధికారులు దిశానిర్దేశం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ సాధారణ ఎన్నికలు-2026ను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు పి. అరుణ్ బాబు ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో

మిగతా 2లో



# ఓటమి భయంతోనే దాడులకు పాల్పడుతున్నారు: మంత్రి

- ధర్మవరంలో ఎన్డీఏ అభ్యర్థులతో కలిసి నామినేషన్ల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్
- 48 వార్డుల్లోనూ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యం
- మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పరిశే సుధాకర్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తాం
- ధర్మవరం అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**ధర్మవరం, అక్టోబరు 18 మనంన్యూస్ :** ఎన్డీఏ కూటమికి ప్రజల్లో పెరుగుతున్న మద్దతును చూసి వైసీపీ నేతలు ఓటమి భయంతోనే హింసాత్మక ఘటనలకు పాల్పడుతున్నారని, బయటి వ్యక్తులను తీసుకొచ్చి ధర్మవరం ప్రశాంతతను దెబ్బతీయాలని చూస్తున్నారని ఆరోపించారు మంత్రి సత్య కుమార్ యాదవ్ విమర్శించారు. ధర్మవరం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఆదివారం ఎన్డీఏ కూటమి అభ్యర్థులతో కలిసి నామినేషన్ల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఐక్యంగా పోటీ చేసి మున్సిపాలిటీలో ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**ఓటమి భయంతోనే వైసీపీ వివాదాలు సృష్టిస్తోంది...** ధర్మవరంలో కూటమికి ప్రజల్లో



పెరుగుతున్న మద్దతును చూసి వైసీపీ నేతలు ఓటమి భయంతో ఎన్నికల ప్రక్రియలో అలజడి సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి విమర్శించారు. బయటి వ్యక్తులను తీసుకొచ్చి ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టాలని చూడటం సరికాదన్నారు. నామినేషన్ పత్రాలు చించివేశారన్న ఆరోపణలను ఖండిస్తూ, ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా, ప్రశాంతంగా జరగాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

**ధర్మవరం ప్రశాంతతకు భంగం కలిగించవద్దు...** రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం, ఘర్షణలకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజల మద్దతుతోనే విజయం సాధించాలని, రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

**అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం...** ధర్మవరంలో చేనేత కార్మికుల అభ్యున్నతికి క్లస్టర్ ఏర్పాటు, ఆయుర్వేద వైద్య కళాశాల, రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. సుమారు రూ.110 కోట్లతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రణాళిక రూపొందించామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ధర్మవరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని వెల్లడించారు.

48 వార్డుల్లోనూ ఎన్డీఏ విజయమే లక్ష్యం...టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతోపనిచేసిధర్మవరం మున్సిపాలిటీలోని 48 వార్డుల్లోనూ కూటమిఅభ్యర్థులను గెలిపించు కోవాలని మంత్రి పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పరిశే సుధాకర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటా మనిధీమా వ్యక్తంచేశారు. ధర్మవరం అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రశాంత వాతావరణమే తమ ప్రధాన లక్ష్యాలని మంత్రి స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలోబిజెపినాయకులుడోలా రాజారెడ్డి, ఓబులేసు, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన స్థానిక సంస్థల ఎన్నికల జనరల్ అబ్జర్వర్



**అనంతపురం, అక్టోబర్ 18 మనంన్యూస్ :** అనంతపురం నగర పాలక సంస్థలో స్థానికసంస్థల ఎన్నికలు -2026లోభాగంగా నామినేషన్ల ప్రక్రియను ఆదివారం అనంతపురం జిల్లా స్థానిక సంస్థల జనరల్ అబ్జర్వర్ బి.స్మరణ్ రాజ్ పరిశీలించారు. నగర పాలక సంస్థకు చేరుకున్న జనరల్ అబ్జర్వర్ కు కమిషనర్ స్వాగతం పలికారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగాఅభ్యర్థుల నామినేషన్లదాఖలు ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకుని, సజావుగా నామినేషన్ల ప్రక్రియ జరిగేలా నగర పాలక సంస్థ కమిషనర్‌కు పలుసూచనలను జనరల్ అబ్జర్వర్‌జారీచేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, ఆర్‌ఓలు, పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియ అంతా ప్రశాంతం...!

- నామినేషన్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్
- ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- పోలీసు అధికారులు,సిబ్బందికి ఎస్పీ సూచనలు



**ధర్మవరం అక్టోబరు 18, మనంన్యూస్ :** ధర్మవరం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల నేపథ్యంలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, బి ఎస్ ఆర్ బాలుర పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదివారం సందర్శించి భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, చివరి రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎన్నికల నియమ నిబంధనలు పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఉల్లంఘనలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై నిఘాఉంచాలనిపోలీసు సిబ్బందికి ఎస్పీ సూచించారు. బందోబస్తు విధుల్లో ఉన్న అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు.





కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంతో ఎన్నికల అధికారులు, స్థానిక ప్రజలు ఊపిరిపించుకున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో మీరు పార్టీ అభ్యర్థులు నామినేషన్లను ప్రశాంతమైన పరిస్థితుల్లో అధికారులకు అందజేశారు. నామినేషన్లు ఘట్టం ప్రశాంతంగా ముగిసింది. ఈ పర్యటనలో అడిషనల్ ఎస్పీ కేవీ మహేష్, డీఎస్పీ రత్నాకర్ రాజు, సీఐలు రెడ్డప్ప, జయ నాయక్, మొహమ్మద్ అలీ, సునీత, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన స్థానిక సంస్థల ఎన్నికల వ్యయ పరిశీలకులు



**అనంతపురం, అక్టోబర్ 18 మనంన్యూస్ :** అనంతపురం నగర పాలక సంస్థలో స్థానిక సంస్థల ఎన్నికలు - 2026లో భాగంగా నామినేషన్ల ప్రక్రియను ఆదివారం మధ్యాహ్నం అనంతపురం జిల్లా స్థానిక సంస్థల వ్యయ పరిశీలకులు జి. సుబ్బరాజ్ పరిశీలించారు. అంతకుముందు నగర పాలక సంస్థకు చేరుకున్న వ్యయ పరిశీలకుల కు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్వాగతం పలికారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా అభ్యర్థుల నామినేషన్ల దాఖలు ప్రక్రియను ఆయన నిశితంగా పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకుని, సజావుగా నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని కమిషనర్ జస్వంత్ రావుకు సూచించారు. ముఖ్యంగా ఎన్నికల్లో ఆయా అభ్యర్థులు నామినేషన్ వేసినప్పటి నుండి ఎన్నికలప్రక్రియ ముగిసే వరకురోజువారి ఎన్నికలవ్యయాన్ని పరిశీలించేలా అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్‌డిఓ ప్రేమంత కుమార్,టిపిఓశేకార్ , మాస్టర్ ట్రైనర్ రిటైర్డ్ ఎస్‌డిసి గోవిందరాజులు ,ఆయా డివిజన్ల ఆర్‌ఓ లుపాల్గొన్నారు.

# ఎంపీటీసీ జడ్పీటీసీ షెడ్యూల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

- 21 నుండి 23 వరకు ఎంపీడీఓ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరణ
- ఎంపీడీఓ రామారావు

**అమరాపురం, అక్టోబర్ 18,మనంన్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల నుండి ఇదే నెల 21నుశిడి, 23వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని అమరాపురం ఎంపీడీఓ డి. రామారావు తెలిపారు. ఈ సందర్భంగా అయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 24న నామినేషన్ల పరిశీలన స్క్రూటీని ఆఫ్ నామినేషన్స్. 25న నామినేషన్ ఫారంలో ఏమైనా తప్పిదాలు జరిగి తిరస్కరించిన నామినేషన్లపై అప్పిలు చేసుకోవచ్చన్నారు. 26న ఎన్నికల అధికారి తిరస్కరణ నామినేషన్ల పై తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. 27న నామినేషన్ల ఉపసంహరణ 27న సాయంత్రంఎన్నికల అధికారిచేఎంపీటీసీ, జడ్పీటీసీ పదవులకు పోటీ చేయు అభ్యర్థుల పేర్లు నోటీస్ బోర్డులో ప్రకటన చేయడం జరుగుతుం దన్నారు. నవంబర్ 3న పోలింగ్,4న అవసరమైన చోట ఎన్నికల అధికారి అనుమతితో రీపోలింగ్ నిర్వహిస్తా మన్నారు. 5నఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు ఆ వెంటనే ఫలితాల ప్రకటన గెలిచిన అభ్యర్థులకు ఎన్నికల అధికారిచే ధృవీకరణ పత్రం అందజేయనున్నట్లు ఎంపీడీఓ రామారావు వివరించారు.



# హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామికి విశేషఅలంకరణ పూజలు

– ఆలయ ప్రధాన అర్చకులు సిద్ధలింగేశ్వరస్వామి



**అమరాపురం,అక్టోబర్ 18, మనంన్యూస్:** నొళంబరాజులు పాలించిన అతి పురాతనమైన ప్రసిద్ధి గాంచిన హేమావతి శ్రీహెంజేరు సిద్దేశ్వరస్వామివారికి ఆదివారం విశేష అలంకరణ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు సిద్ధలింగేశ్వర స్వామి తెలిపారు. ఉదయం స్వామివారికీ వివిధ అభిషేక ములు, పంచామృతభిషేకం జరిపి, వివిధ పూలు, పూల హారాలతో విశేష అలంకరణ చేసి, నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి తీర్థప్రసాదంవితరణచేసారు. ఈకార్యక్ర మంలో ఈ ప్రాంతావాసులే కాకా ఉమ్మడి అనంతపురముజిల్లా,కర్నాటకలోనివివిధ ప్రాంతాలకుచెందిన భక్తులు అధికసంఖ్య లోపాల్గొని స్వామి వారిని దర్శించుకోవడం విశేషం.

## నేడు నీలకంఠా పురంలో జరిగే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంను జయప్రదం చేయండి

– మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్



**మడకశిర, అక్టోబర్ 18,మనంన్యూస్:** నేడు సోమవారం నీలకంఠాపురంలో జరిగే కాంగ్రెస్ పార్టీ మడకశిర నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంను జయప్రదం చేయాల్సిందిగా స్థానిక మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్ తెలిపారు. ఆదివారం ఆదిరెడ్డి పాళ్యం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ నేడు సోమవారం మధ్యాహ్నం 1గంటకు జరిగే ఈ సమావేశంనకు ముఖ్య అతిథు లుగా మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీ చైర్మన్ డాక్టర్ రఘువీరారెడ్డి హాజరవుతారన్నారు. త్వరలోనే జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచు ఎన్నికల్లో భాగంగా ఎన్నికల బరిలో నిలిచే పార్టీ అభ్యర్థుల ఎంపికతో పాటు ఎన్నికలు పట్ల పార్టీ శ్రేణులకు మార్గదర్శనం, పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున నియోజక వర్గంలోని కాంగ్రెస్ పార్టీ పెద్దలు, పార్టీ ప్రతినిధులు, నాయకులు, పార్టీ అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సమావేశంను జయప్రదం చేయాల్సిందిగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్ కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జి. ప్రభాకర్ రెడ్డి, మండల కన్వీనర్ టీవీఎస్ మంజునాథ్, నాయకులు సరంగాల నాగరాజు, బాబు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మడకశిర నగరపంచాయతీ కూటమి పార్టీల ఉమ్మడి చైర్మన్ అభ్యర్థిగా సురంగాల శ్రీనివాసులు నామినేషన్ దాఖలు



**మడకశిర, అక్టోబర్ 18,మనంన్యూస్:** ఇదే నెల 28న జరగనున్న మడకశిర నగరపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కూటమి పార్టీలకు చెందిన ఉమ్మడి చైర్మన్అభ్యర్థిగా మడకశిర పట్టణంనకు చెందిన వాల్మీకి సురంగాల ఈశ్వరప్ప కుమారుడు శ్రీనివాసులు ఆదివారం తమ నామినేషన్ దాఖలు చేసారు.కూటమిపార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, జన సైనికులు, అధిక సంఖ్యలో అభిమానులు తన కుటుంబ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## మడకశిర నగరపంచాయతీ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా సురంగాల నాగరాజు నామినేషన్ దాఖలు

**మడకశిర, అక్టోబర్ 18,మనంన్యూస్:** ఇదే నెల 28న జరగనున్న మడకశిర నగరపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా మడకశిర పట్టణంనకు చెందిన వాల్మీకి వర్గానికి చెందిన సురంగాల నాగరాజు ఆదివారం తమ నామినేషన్ దాఖలు చేసారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గంగులవాయి పాళ్యం ప్రభాకర్ రెడ్డి, మడకశిర కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ టీవీఎస్ మంజునాథ్,మాజీ లెక్చరర్ బేగార్లపల్లి నాగరాజు, నాయకులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



# ధర్మవరం మున్సిపల్ ఎన్నికలు.. కూటమిలో వార్డుల పంపకాలపై ఉత్కంఠ!

▪ నామినేషన్లు ముగిసాయి...పంపకాల్లో వార్డులు ఎన్ని..? ▪ 48 వార్డుల్లో ఏ పార్టీకి ఎన్ని సీట్లు? టీడీపీ, బీజేపీ, జనసేన మధ్య కొనసాగుతున్న చర్చలు




**ధర్మవరం అక్టోబర్ 18 మనంన్యూస్ :** ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో కూటమి పార్టీల మధ్య వార్డుల పంపకాల వ్యవహారం ఉత్కంఠ రేపుతోంది. మున్సిపాలిటీలోని మొత్తం 48 వార్డులకు తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీలకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడంతో, చివరకు ఏ పార్టీకి ఎన్ని వార్డులు కేటాయిస్తారన్న అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. చైర్మన్ అభ్యర్థిగా పరిశే సుధాకర్‌కు అవకాశం కల్పించడంతో ఒక కీలక అంశంపై స్పష్టత వచ్చినప్పటికీ, వార్డుల పంపకాలపై మాత్రం ఇంకా ఉత్కంఠ కొనసాగుతోంది.

**సీట్ల సర్దుబాటుపై ఏకాభిప్రాయం కుదిరేనా?**
కూటమిలోని మూడు పార్టీల నాయకులు వార్డుల వారీగా సీట్ల పంపకాలపై ఇప్పటికే ఒక వేదికపై సమావేశమై చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అయితే, కొన్ని వార్డుల కేటాయింపు విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడంతో పంపకాల ప్రక్రియపూర్తిస్థాయిలోకొలిక్కిరాలేదనిసమా చారం. ఏ పార్టీకి ఎన్ని వార్డులు కేటాయించాలి? ఏ వార్డులో ఏ పార్టీ అభ్యర్థిని బరిలోకి దించాలి? అన్న అంశాలపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

**నామినేషన్లతో పెరిగిన ఆశావహుల ఉత్కంఠ...** మూడు పార్టీలకు చెందిన ఆశావహులు ఇప్పటికే తమ తమ తరఫున నామినేషన్లు దాఖలు చేయడంతో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. కూటమి తరఫున పోటీ చేసే అభ్యర్థుల జాబితాలో తమ పేరుకు చోటు దక్కుతుందా? ఏ పార్టీ అభ్యర్థిగా తమ పోటీ ఖరారవుతుంది? అన్న ప్రశ్నలు అభ్యర్థులను ఉత్కంఠకు గురిచేస్తున్నాయి. తమకు అనుకూలంగా సీటు ఖరారు చేసుకునేందుకు ఆయా పార్టీల నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

**48 స్థానాల్లోనూ విజయం సాధిస్తాం: మంత్రి సత్యకుమార్ యాదవ్**
ఆదివారం కూటమి అభ్యర్థులతో కలిసి నామినేషన్ల కార్యక్రమానికి హాజరైన మంత్రి సత్యకుమార్ యాదవ్, ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో కూటమి 48 స్థానాల్లోనూ విజయం సాధిస్తుందనే ధీమా వ్యక్తం చేసినట్లు తెలిసింది. త్వరలోనే వార్డుల వారీగా పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు పూర్తి చేసి,



సమన్వయంతో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

**తుది జాబితాపైనే అందరి దృష్టి...**
మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి విషయంలో స్పష్టత వచ్చిన నేపథ్యంలో, ఇప్పుడు వార్డుల పంపకాలపైనేప్రధానంగా చర్చ సాగుతోంది. కూటమిలోని మూడు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు ఎలా జరుగుతుంది? ఏ పార్టీకి ఎన్ని వార్డులు దక్కుతాయి? ఇప్పటికే నామినేషన్లు వేసిన అభ్యర్థుల్లో ఎవరికి పార్టీ మద్దతు లభిస్తుంది? అన్న అంశాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.మొత్తంగా ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ఐక్యంగా ముందుకు సాగుతామని ప్రకటిస్తున్నప్పటికీ, వార్డుల కేటాయింపుపై తుది నిర్ణయం వెలువడే వరకు ఆశావహుల్లో ఉత్కంఠ తప్పేలా లేదు. మూడు పార్టీల నాయకులు చర్చలను కొలిక్కి తెచ్చి, వార్డుల వారీగా అభ్యర్థులనుఖరారు చేసినతర్వాతేఎన్నికల ప్రచారానికి పూర్తి స్థాయి స్పష్టత వచ్చే అవకాశముంది.

# ధర్మవరం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగింపు...!

▪ ఛైర్‌పర్సన్‌కు 19,కౌన్సిలర్ పదవులకు 355 నామినేషన్లు ▪ ఎన్నికల సహాయ అధికారి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య వెల్లడి







**ధర్మవరం, అక్టోబర్ 18, మనం న్యూస్ :** ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలో మూడు రోజుల పాటు స్వీకరించిన నామినేషన్లకు సంబంధించిన తుది వివరాలను ఎన్నికల సహాయ అధికారి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య ఆదివారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పురపాలక సంఘం పరిధిలో రెండవ సాధారణ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు-2026లో భాగంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్, 48 వార్డుల కౌన్సిలర్ పదవులకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఆదివారంతో ముగిసింది. అక్టోబర్ 16 నుంచి 18వ తేదీ వరకు మూడు రోజుల పాటు మొత్తం 374 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో ఛైర్‌పర్సన్ పదవికి 19, కౌన్సిలర్ పదవులకు 355 నామినేషన్లు వచ్చాయి.

ఛైర్‌పర్సన్ పదవికి 19 నామినేషన్లు...మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవికి తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నుంచి అత్యధికంగా 9 నామినేషన్లు దాఖలయ్యాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 3, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి 2, స్వతంత్ర అభ్యర్థుల నుంచి 2 నామినేషన్లు వచ్చాయి. కాంగ్రెస్, బహుజన్ సమాజ్ పార్టీ, నవతరం పార్టీ నుంచి ఒక్కొక్క నామినేషన్ దాఖలైంది. బీజేపీ, జనసేన, సీపీఐ,



సీపీఎం,ఎన్సీపీనుంచినామినేషన్లు దాఖలు కాలేదు.

కౌన్సిలర్ పదవులకు 355 నామినేషన్లు... ధర్మవరం మున్సిపాలిటీలోని 48 వార్డుల కౌన్సిలర్ పదవులకు మొత్తం 355 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో టీడీపీ నుంచి 122, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 104, బీజేపీ నుంచి 48, జనసేన పార్టీ నుంచి 34 నామినేషన్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థులు 43 నామినేషన్లు దాఖలు చేశారు. సీపీఐ నుంచి 3, బీఎస్పీ నుంచి ఒక నామినేషన్ దాఖలైంది. కాంగ్రెస్, సీపీఎం, ఎన్సీపీ, ఇతర పార్టీల నుంచి నామినేషన్లు రాలేదని నివేదికలో పేర్కొన్నారు.

గట్టి పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా నామినేషన్లు...నామినేషన్ల ప్రక్రియ మొదటి రోజు కొంత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నప్పటికీ, శనివారం, ఆదివారాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రశాంతంగా సాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ అమలు చేస్తూ కేంద్రాల పరిసరాల్లో గుంపులుగా ప్రజలు గుమిగూడకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులతో పాటు వారికి మద్దతుగా వచ్చిన వ్యక్తులను తనిఖీ చేసిన అనంతరం నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతించారు. దీంతో చివరి రెండు రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా నామినేషన్ల ప్రక్రియ సజావుగా ముగిసింది.







# సప్త చిరంజీవులు ఏడుగురు మహా పురుషులు



– పాఠకుల కోసం "మనం" ప్రత్యేక కథనం

**మడకశిర, అక్టోబర్ 18,మనంన్యూస్:** సప్త చిరంజీవులు హిందూ పురాణాల ప్రకారం, ఈ ఏడుగురు మహా పురుషులు మరణం లేనివారు. వీరు ఇప్పటికీ మన మధ్యనే ఉన్నారని, ధర్మాన్ని రక్షిస్తున్నారని నమ్మకం.హనుమంతుడు శక్తికి, అచంచలమైన భక్తికి మారుపేరు. శ్రీరాముని పట్ల ఆయనకున్న నిబద్ధత, సేవాభావం అనంతమైనది. కలియుగంలో భక్తుల కోరికలు తీర్చే దైవంగా ఆంజనేయుడు నిలిచాడు. వేద వ్యాసుడు మహా భారత రచయిత, వేదాలను విభజించిన జ్ఞాన మూర్తి. అపారమైన జ్ఞానానికి, వివేకానికి ఆయన ప్రతీక. సత్యం, ధర్మం గురించి ఆయన బోధనలు శాశ్వతమైనవి.పరశురాముడు శ్రీమహావిష్ణువు యొక్క ఆరవ అవతారం. అన్యాయాన్ని ఎదిరించే ధైర్యానికి, యుద్ధ నైపుణ్యానికి ఆయన నిదర్శనం. క్షత్రియ అహంకారాన్ని అణచి, ధర్మాన్ని కాపాడిన వీరుడు.విభీషణుడు రావణుడి సోదరుడైనప్పటికీ, అధర్మాన్ని వీడి ధర్మాన్ని (శ్రీరాముని) ఎంచుకున్నాడు. సత్యం వైపు నిలబడాలనే ధైర్యానికి విభీషణుడు ఉదాహరణ.అశ్వత్థామ ద్రోణాచార్య కుమారుడు. గొప్ప యోధుడైనప్పటికీ, చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తంగా కలియుగాంతం వరకు భూమిపై తిరుగుతూనే ఉంటాడని శాపం పొందాడు. కర్మ ఫలానికి ఇదొక హెచ్చరిక. మహాబలి దానగుణానికి, త్యాగానికి చిరునామా. రాక్షస రాజైనప్పటికీ, ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకున్నాడు. వామనుడికి మూడు అడుగుల నేల ఇచ్చి, పాతాళ లోకానికి వెళ్ళిన త్యాగధనుడు. కృపాచార్యుడు పాండవ, కౌరవుల గురువు. యుద్ధ నీతికి, నిష్పక్షపాత బుద్ధికి, రాజధర్మానికి కట్టుబడి ఉండటంలో ఆయన ఆదర్శప్రాయుడు.గమనిక: అశ్వత్థామా బలిర్వ్యాసో హనూమాంశ్చ విభీషణః కృపః పరశురామశ్చ సప్తైతే చిరంజీవినః అనే శ్లోకం ద్వారా వీరిని స్మరించుకుంటారు.వీరి కథలు ధైర్యం, త్యాగం ధర్మం ఎప్పటికీ అంతరించిపోవని మనకు గుర్తుచేస్తాయి.



సమాచార సేకరణ:
కె. సిద్దేశ్ కుమార్
సీనియర్ జర్నలిస్ట్
తమ్మడేపల్లి,
అమరాపురం
మండలం.

# అట్టహాసంగా రమేష్ గౌడ్ నామినేషన్ దాఖలు



**అనంతపురం, అక్టోబర్ 18 మనం న్యూస్ :** అనంతపురం నగర మేయర్ పదవికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా చిట్లూరు రమేష్ గౌడ్ అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ఆయన అభ్యర్థిత్వాన్ని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి, మాజీ మేయర్ మహమ్మద్ వసీం బలపరిచారు. ముందుగా మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్.. మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్వగృహం నుంచి వైసీపీ శ్రేణులతో భారీ ర్యాలీగా బయలుదేరి నామినేషన్ దాఖలు చేసే నగరపాలక సంస్థ కార్యాలయానికి చేరుకున్నారు.అక్కడి నుంచి నామినేషన్ కేంద్రానికి దాఖలు చేయడానికి రమేష్ గౌడ్ వెళ్లారు. నామినేషన్‌దాఖలు చేసిన రమేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం అనంతపురం నగరాన్ని భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. నగర అభివృద్ధిని విస్మరించి ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. నగర ఎమ్మెల్యే, ఆయన అనుచరులు భూ దందాలకు పాల్పడుతున్నారని, ప్రజలను బెదిరింపులకు గురి చేస్తున్నారని రమేష్ గౌడ్ ఆరోపించారు. నగరంలోని విలువైన భూముల వ్యవహారాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఆయన అనుచరులు అక్రమాలకు పాల్పడుతూ నగరాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రజల ప్రయోజనాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. మన అనంతపురం నగరాన్ని మన మందరం కలిసికట్టుగా కాపాడుకుందా మన్నారు. నగరంలో నెలకొన్న సమస్యలు, పాలనాపరమైన అంశాలపైకూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మేయర్ అభ్యర్థిగా వైసీపీ తరపున నామినేషన్ దాఖలు చేశానని..తనకు ఒకసారి అవకాశం ఇస్తే నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని, నగరంలో డ్రైనేజ్ సమస్య లేకుండా చూస్తానని, ప్రజా సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు అనంత చంద్రా రెడ్డి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, నగర అధ్యక్షుడు చింతా సోమశేఖర్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు సాకే చంద్ర, మాజీ డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, ఉమ్మడి మదన్ మోహన్ రెడ్డి, నాయకులు రిజ్వాన్, కమల భూషణ్, రిలాక్స్ నాగరాజు, నాగార్జున, పెన్నో బులేసు, మహిళ నాయకురాలు.. బిందెల శ్రీదేవి రెడ్డి, శోభ, భారతి తదితరులు పాల్గొన్నారు.

- మాజీ ఎమ్మెల్యే అనంత స్వగృహం నుంచి భారీ ర్యాలీగా బయలుదేరిన వైసీపీ శ్రేణులు
- కూటమి పాలనలో విసిగి చెందిన ప్రజలు.. వైసిపికి పట్టం కడతారు
- 62 డివిజన్లకు 62 గెలుస్తామని ధీమా వ్యక్తం చేసిన రమేష్ గౌడ్
- మేయర్ అభ్యర్థిత్వాన్ని బలపరిచిన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, మాజీ మేయర్ వసీం
- కూటమి పాలనలో అనంత అభివృద్ధి కుంటుపడింది : మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్
- ఎమ్మెల్యే దగ్గుపాటి, ఆయన అనుచరులపై విమర్శలు



## ప్రశాంతంగా ముగిసిన మడకశిర నగర పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం

▪ చైర్మన్ స్థానాలకు 13 మంది అభ్యర్థులు ▪ 23 వార్డులకు 74 మంది అభ్యర్థులు ▪ కమిషనర్ మురళీధర్

**మడకశిర, అక్టోబర్ 18,మనంన్యూస్:** ఇదే నెల 28న జరగనున్న మడకశిర నగరపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం అభ్యర్థుల నామినేషన్ల ఘట్టం ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా నగరపంచాయతీ కమిషనర్ మురళిధర్ మాట్లాడుతూ చైర్మన్ స్థానంనకు వివిధ పార్టీలకు చెందిన మొత్తం 13మంది వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి 3,జనసేన (కూటమి) పార్టీ నుండి 8,కాంగ్రెస్ పార్టీ నుండి 2 నామినేషన్లు, 23 వార్డులకు గాను 74మంది నామినేషన్లను స్వీకరించడం జరిగిందని కమిషనర్ వివరించారు. ఇదే నెల 16నుండి18వరకు జరిగిన నామినేషన్ల ప్రక్రి యలో భాగంగా ఎలాంటిసంఘటనలకుఅవకాశంలేకుండా, అభ్యర్థులకు ఎలాంటిఇబ్బందులుతలెత్తకుండా ప్రశాంత వాతావరణంలోనామినేషన్ల ఘట్టంముగిసేందుకు మడకశిర అర్బన్ సీఐ జి. శివరాముడు, రూలర్ సీఐ ఏ. రాజ్ కుమార్ అమరాపురం,అగళి,గుడిబండ, రొళ్లఎస్ఐలు ఎస్.వలీ బాషా,రంగడుయాదవ్, రమేష్‌బాబు,నరసింహుడు, నియో జకవర్గంలోని ఏఎస్ఐ,హెడ్‌కానిస్టేబుళ్ళు,పురుష, స్త్రీ పోలీసు కానిస్టేబుళ్ళు, హోం గార్డులతో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.



# నేడు గుడిబండలో అఖిలపక్ష సమావేశం



– ఎంపీడీఓ డాక్టర్ కేశవరెడ్డి

**మడకశిర, అక్టోబర్ 18,మనంన్యూస్:** నేడు మండల కేంద్రమైన గుడిబండలో త్వరలోనే జరగనున్న గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నేడు సోమవారం సాయంత్రం 4 గంటలకు మండలంలోని అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన అఖిలపక్ష సమావేశంను నిర్వహించనున్నట్లు గుడిబండ ఎంపీడీఓ డాక్టర్ పి. కేశవరెడ్డి తెలిపారు. ఆదివారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, మీడియా మిత్రులు హాజరు కావలసినదిగా అయన విజ్ఞప్తి చేసారు.ఈ సమావేశంనకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జయ కుమార్ బాబు, సహాయక ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంపీడీఓ లు హాజరవుతారన్నారు. కావున మండలంలోని టిడిపి, వైసీపీ, కాంగ్రెస్, బీజేపీ, జనసేన తదితర పార్టీలకు చెందిన నాయకులు ఆయా పార్టీలకు చెందిన ప్రతినిధులు తప్పక హాజరు కావాల్సిందిగా ఎంపీడీఓ కేశవ రెడ్డి కోరారు.

# స్థానిక ఎన్నికలలో గెలిచి తీరాలి

– ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపికపై టిడిపి కార్యకర్తలతో సమీక్ష

– కొన్ని గ్రామాల అభ్యర్థుల ఎంపికపై స్పష్టత



**ఆత్మకూరు అక్టోబర్ 18 మనంన్యూస్:** స్థానిక ఎన్నికలలో గెలిచి రావాలని రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీత టిడిపి కార్యకర్తలకు నాయకులకు విజ్ఞప్తి చేశారు ఆదివారం జిల్లా కేంద్రంలోని పరిటాల క్యాంపు కార్యాలయంలో ఎంపీటీసీల అభ్యర్థుల ఎంపికపై గ్రామాల కార్యకర్తల నాయకులతో ఎమ్మెల్యే సునీతమ్మ సమీక్ష నిర్వహించి కసరత్తు మొదలుపెట్టారు మండల కేంద్రం ఆత్మకూరులో రెండు కి ఉరుముల ఓబులేష్ ను ప్రతిపాదించే విధంగా సమాచారం ఉంది పియాలేరు ఎంపీటీసీ స్థానానికి అదే గ్రామానికి చెందిన బేల్దారి ఓబులపతి ని ఖరారు చేశారు సనప ఎంపీటీసీ స్థానానికి కురుబ పి పోతులయ్యను ఎంపిక చేశారు బి యాలేరు ఎంపీటీసీ స్థానానికి అలాగే ఎంపీపీ అభ్యర్థిగా మదిగుబ్బ మల్లికార్జున రెడ్డిని ఎంపిక చేసే యోచనలో ఉన్నట్లు ప్రచారం సాగుతుంది వేపచెర్ల ఎంపిటిసి స్థానానికి వి ఈ తండాకు చెందిన హేమల నాయక్ ను ఎంపికైనట్లు ఆ గ్రామస్తులు తెలిపారు ఆత్మకూరు వన్ తలపూరు ముట్టాలా గొ రు దిండ్ల తోపుదుర్తి సింగంపల్లి ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థులను తేలాల్సి ఉంది పూర్తి సమాచారం రెండు రోజుల్లో అధికారికంగా వచ్చేలా నియోజకవర్గ అధిష్టాన నాయకులు తెలుపుతున్నారు మండలంలోని గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలకు నాయకులకు పరిటాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు

# వైకాపా పార్టీ గెలుపు లక్ష్యంగా సైనికుల్లా పని చేయాలి

**గుడిబండ అక్టోబర్ 18 మనంన్యూస్ :** జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలువైఎస్ఆర్సిపి పార్టీగెలుపే లక్ష్యంగా సైనికుల్లా పనిచేయాలని గుడిబండ వైకాపా నాయకులు సూచి కార్యకర్తలకు సూచించారు.కొంకలు గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం ఆవరణంలో మాజీ ఎమ్మెల్యే పలమనేరు తిప్పేస్వామి వర్గం నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, ఆదివారం కార్యకర్తలతో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల పై మాజీ జడ్పిటిసి భూతరాజు, మాజీ ఎంపీపీ రాధమ్మ, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొంకల్లు శివకుమార్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 15 ఎంపీటీసీలు, 16 సర్పంచుల అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలనికార్యకర్తలకునాయకులకు పిలుపునిచ్చారు.రానున్న 2029 ఎన్నికల్లో జగనన్న ను ముఖ్యమంత్రిగా చేసుకోవడమే ప్రధాన లక్ష్యమన్నారు.



# జడ్పీటీసీ పీఠం ఎవరికి..?

పార్టీ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? ఆశావహుల్లో ఎవరికి అవకాశం కల్పిస్తుంది? అన్నది ఆసక్తికరంగా మారింది.

జడ్పీటీసీ బాధ్యతలు ఏమిటి..?

జడ్పీటీసీ సభ్యుడి బాధ్యత కేవలం ఎన్నికల్లో గెలవడానికే పరిమితం కాదు. మండలంలోని గ్రామాల సమస్యలను జిల్లా పరిషత్ సమావేశాల్లో ప్రస్తావించడం, అభివృద్ధి ప్రణాళికలపై చర్చించడం, ప్రభుత్వ శాఖలతో సమన్వయం కోసం కృషి చేయడం వంటివి ముఖ్యమైన బాధ్యతలు.ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం జిల్లా పరిషత్‌కు అప్పగించిన విధుల పరిధిలో మండలాల అభివృద్ధి ప్రణాళికల సమన్వయం, పనుల అమలుపై పర్యవేక్షణ, విద్యాసంస్థల అభివృద్ధికి సంబంధించిన అంశాలు ఉంటాయి.అయితే ప్రతి పనిని జడ్పీటీసీ ఒక్కరే నేరుగా మంజూరు చేయడం లేదా అమలు చేయడం సాధ్యం కాదు.నిధులు, అధికారాలు, సంబంధిత శాఖల అనుమతులు కూడా కీలకమే.

మండల అభివృద్ధికి ఎదురుచూపులు....మండలంలోని గ్రామీణ రహదారుల మెరుగుదల, తాగునీటి సరఫరా, సాగునీటి వనరుల అభివృద్ధి, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, ఆరోగ్య సేవలు, రైతులకు అవసరమైన సదుపాయాలు వంటి అంశాలపై ప్రజల అవసరాలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంటుంది. నల్లచెరువు మండలంలో ఏ గ్రామంలో ఏ సమస్య తీవ్రంగా ఉందన్నది గ్రామాలవారీగా పరిశీలించి, ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించి అభివృద్ధి ప్రాధాన్యాలను నిర్ణయించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా రహదారుల మరమ్మతులు, వేసవిలో తాగునీటి ఇబ్బందులు ఉన్న ప్రాంతాలు, చెరువులు--నీటి వనరుల అభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పన వంటి అంశాలపై వాస్తవ పరిస్థితులను గుర్తించి కార్యాచరణ రూపొందించాల్సి ఉంటుంది.ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం ఒక ఎత్తయితే, ఎన్నికల అనంతరం వాటి అమలుకు కృషి చేయడం మరో ఎత్తు. గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రతిపాదనలు రూపొందించి, నిధుల కోసం జిల్లా పరిషత్, సంబంధిత శాఖల వద్ద నిరంతరం ప్రయత్నించే నాయకత్వం అవసరమని ప్రజలు భావించే అవకాశం ఉంది.

రాజకీయ పదవా? ప్రజాసేవకు వేదికనా..?

జడ్పీటీసీ పదవిపై ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో అభ్యర్థి ఎంపికతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం, అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళిక, గ్రామాల సమస్యలపై అవగాహన వంటి అంశాలు కూడా చర్చకు రావాల్సిన అవసరం ఉంది.తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థి ఎవరైనా, మండలంలోని అన్ని గ్రామాలను సమాన దృష్టితో చూస్తూ అభివృద్ధికి కృషి చేయడం ప్రధాన బాధ్యతగా నిలవనుంది. పార్టీ రాజకీయాలు ఒకవైపు, ప్రజల సమస్యలు మరోవైపు ఉన్నప్పటికీ ఎన్నికైన ప్రతినిధి ప్రజల అవసరా లకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది.మొత్తానికి నల్లచెరువు జడ్పీటీసీ పీఠం ఎవరికి దక్కుతుంది? ఆశావహుల్లో ఎవరికి పార్టీ అవకాశం కల్పిస్తుంది? అభ్యర్థి ఎంపికలో రాజకీయ సమీకరణాలు ఏ మేరకు ప్రభావం చూపుతాయి? అన్న ప్రశ్నలకు పార్టీ అధికారిక నిర్ణయం వెలువడిన తర్వాతే స్పష్టత రానుంది.అదే సమయంలో, జడ్పీటీసీగా ఎన్నికయ్యే వ్యక్తి మండల అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికతో ముందుకు వస్తారన్నదే ప్రజలకు మరింత కీలకమైన అంశం.

# మడకశిర డిపోలో ఎన్ఎంయుఏ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ ధర్నా

**మడకశిర, అక్టోబర్ 18,మనంన్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఏపీఎస్ఆర్టీసీలో 1/2019సర్కులర్‌ను తప్పకుండాఅమలుచేయాలని కోరుతూ ఆదివారం ఏపీఎస్ఆర్టీసీ మడకశిర డిపో ఎన్ఎంయుఏ ఆధ్వర్యంలో గేట్ దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా 1/2019సర్కులర్ ను తప్పకుండా అమలుచేయాలని,ఉద్యోగుల సమస్యలువెంటనే పరిష్కరించాలని, అక్రమ సస్పెన్షన్లను ఎత్తివేయాలని, తదితర డిమాండ్లతో ఎన్ఎంయుఏ మడకశిరడిపో సెక్రెటరీ కరియప్పఅధ్యక్షతన గేట్‌మీటింగ్‌ధర్నా కార్యక్రమంను నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డిపో చైర్మన్ ముద్దప్ప, గ్యారేజ్‌సెక్రెటరీ బాబు, ఆర్గనైజర్ జయసింహ, కండక్టర్లు నారాయణ, కార్తీక్, డ్రైవర్లు సురేష్,అబ్బాస్,దాదాపీర్, నాగరాజు, చెన్నరాయప్ప, పాపన్న, గ్యారేజ్ నుండి రసూల్, బాబ్జాన్, నరేష్ వీరితోపాటు ఎస్ డి ఐ షబ్బీర్ పాల్గొన్నారు.



# ఉమ్మడి అభ్యర్థి అజేష్ ని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తాం

– ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం అక్టోబర్ 18 మనంన్యూస్ :** అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరపున బరిలో నిలిచిన బీజేపీ యువమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజేష్ యాదవ్ ఆదివారం నామినేషన్ దాఖలు చేశాడు ఈ కార్యక్రమానికి అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ స్థానిక ఎమ్మెల్యే



దగ్గుబాటి ప్రసాద్ తో కలిసి హాజరయ్యాడు. అంతకుముందు కోర్టు రోడ్డు నుంచి టవర్ క్లాక్ మీదుగా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వరకు సాగిన నామినేషన్ ర్యాలీలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభ్యర్థులు భారీగా పాల్గొన్నారు. నగర వీధులన్నీ కూటమి జెండాలతో రెపరెపలాడుతూ, కార్యకర్తల ఉత్సాహంతోసందడిగా మారాయి.ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ , మంత్రి సత్యకుమార్ యాదవ్ , అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ , టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు , జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్ ఏరాసు ప్రతాపరెడ్డి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్ రెడ్డి , జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు మరియు హుడా చైర్మన్ వరుణ్ , బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజేష్ , టిడిపి బిజెపి జనసేన కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటీ,విద్యాశాఖలమంత్రి,యువ నాయకుడు



నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని,గత పాలనలో నష్టపోయిన ప్రజలు2024ఎన్నికల్లోఎన్డీఏ కూటమి కి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయాన్ని అందించారు. ఈసారి కూడా ప్రజలు మరింత భారీ మెజార్టీతో కూటమి అభ్యర్థులను గెలిపిస్తారనే నమ్మకంఉందని ఆయన ఆశ బావ వ్యక్తం చేశాడు.



# అన్ని పంచాయతీల్లోనూ పసుపు జెండా ఎగరాలి

నాయకులకు కార్యకర్తలకు మండల కన్వీనర్, సింగల్ విండో అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పిలుపు

**గుడిబండ అక్టోబర్ 18 మనం న్యూస్ :** రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మండల వ్యాప్తంగా 16 పంచాయితీల్లోనూ 15 ఎంపీటీసీ స్థానాల్లో కూడా కూటమి అభ్యర్థులే విజయం సాధించి పసుపు జెండా ఎగరవేయాలని మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, సింగిల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు న్యాయ వాది శివకుమార్ ఇంటి ఆవరణంలో ఆదివారం మండల వ్యాప్తంగా ఎంపిక చేసిన ఎంపీటీసీల జాబితాలను సేకరించడానికి సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి మండలంలోని 16 పంచాయతీల్లోని ఎంపీటీసీలు జడ్పిటిసిగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్న అభ్యర్థుల జాబితా లను వారు పంచాయతీల వారీగా సేకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో కూటమి నాయకుల మధ్య చిన్నచిన్న వేదాలు ఉన్న వాటిని పక్కనపెట్టి అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థుల తరపున ఇంటింటికి కూటమి నాయకులు ప్రచారాలు చేసి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు.మండల వ్యాప్తంగా 16 పంచాయతీల్లోని 15 ఎంపీటీసీ స్థానాల్లో కూడా కూటమి ప్రభుత్వం విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరు సైనికుల పనిచేసి గుడిబండ మండలం నుంచి అత్యధిక స్థానాలు గెలిపించి మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్‌రాజుకుమాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యు లు శ్రీనివాసమూర్తికి బహుమా నంగా ఇవ్వాలని నాయకులను కార్యకర్తలను వారు కోరారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అందరూ బాగుండాలంటే వైయస్సార్ పార్టీ తరపున నిలబడిన అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించి జగన్మోహన్ రెడ్డికి షాక్ ఇవ్వాలన్నారు. అధిష్టానం ఎ అభ్యర్థిని ఎంపిక చేసిన అలాంటి అభ్యర్థికి ఓట్లు వేయించి గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై



ఉందన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గతంలో గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు చేసిన అవినీతి అక్రమాలు ప్రజలపై చేసిన దాడులు దౌర్జన్యాలు అరికట్టాలంటే కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని అందుకు ప్రతి ఒక్కరు సహకరించి కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలోమండలములోని 16 పంచాయతీల్లోని ముఖ్యమైన లిటిడిపి నాయకులు బిజెపి జనసేనమండలకన్వీనర్‌మంజు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు నూతనంగా పోటీ చేసే ఎంపీటీసీ సర్పంచ్ జడ్పిటిసి అభ్యర్థులు పాల్గొన్నారులి.

# లేపాక్షి జెడ్పీటీసీ రేసులో బీజేపీ నేత నరసింహమూర్తి భార్య

- బీసీ సామాజిక వర్గంలో బలమైన పరిచయాలు..
- ఎన్నికల బరిలోకి దిగితే మారనున్న రాజకీయ సమీకరణాలు

**లేపాక్షి, అక్టోబర్ 18, మనంన్యూస్:** లేపాక్షి మండలంలో జెడ్పీటీసీ ఎన్నికల వేడి క్రమంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో లేపాక్షి మండల బీజేపీ అధ్యక్షుడు ఎం. నరసింహమూర్తి భార్య జెడ్పీటీసీ అభ్యర్థిగా బరిలోకి దిగే అవకాశాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ఆమె పోటీకి దిగితే మండలంలో రాజకీయ సమీకరణాలు మారే అవకాశాలున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.బీజేపీ మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్న నరసింహమూర్తి బీసీసామాజిక వర్గానికి చెందిన నాయకుడు కావడంతో పాటు, ఆ సామాజిక వర్గంలో మంచి పరిచయాలు, బలమైన సంబంధాలు కలిగిన వ్యక్తిగా స్థానికంగా గుర్తింపు పొందారు. బీసీ వర్గాల్లో ఆయనకున్న పరిచయాలు, పార్టీ శ్రేణులతో ఉన్న సంబంధాలు జెడ్పీటీసీ ఎన్నికల సమయంలో కీలకంగా మారే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఆయన భార్య అభ్యర్థిత్వం తెరపైకి రావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించు



కుంది.మండల స్థాయిలో బీజేపీని బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తున్న నరసింహమూర్తి కుటుంబం నుంచి జెడ్పీటీసీ బరిలోకి అభ్యర్థి దిగితే, అది కేవలం ఒక కుటుంబం నుంచి వచ్చిన రాజకీయ ప్రయత్నంగానే కాకుండా, బీసీ సామాజిక వర్గం మద్దతును కూడగట్టుకునే అంశంగానూ చర్చకు దారితీసే అవకాశం ఉంది. అయితే ఎన్నికల్లో సామాజిక వర్గాల ప్రభావంతో పాటు అభ్యర్థి ప్రజలతో ఉన్న సంబంధాలు, స్థానిక సమస్యలపై అవగాహన, పార్టీ బలం కూడా కీలక పాత్ర పోషించనున్నాయి.ఇదిలా ఉండగా, జెడ్పీటీసీ స్థానాన్ని దక్కించుకునేందుకు ఇతర రాజకీయ పార్టీలు సైతం తమ వ్యూహాలను సిద్ధం చేసుకునే అవకాశం ఉంది. నరసింహమూర్తి భార్య అభ్యర్థిత్వం ఖరారైతే లేపాక్షి మండలంలో ఎన్నికల పోరు మరింత ఆసక్తికరంగా మారనుంది. ముఖ్యంగా బీసీ సామాజిక వర్గంలో ఆయనకున్న పరిచయాలు, బీజేపీ శ్రేణుల మద్దతు ఏ మేరకు ఎన్నికలపై ప్రభావం చూపుతాయన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.అభ్యర్థిత్వంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉండగా, నరసింహమూర్తి కుటుంబం ఎన్నికల బరిలోకి దిగుతుందా? దిగితే లేపాక్షి రాజకీయాల్లో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయి? అన్నది వేచి చూడాలి.

## జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ఖరారుకు నేడు టీడీపీ కీలక సమావేశం

**- కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు**
**- ఉదయం 9 గంటలకు కదిరి పీవీఆర్ గ్రాండ్‌లో సమావేశం**



**గాండ్లపెంట, అక్టోబర్ 19 (మనం న్యూస్):** మండలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపికకు సంబంధించి తెలుగుదేశం పార్టీ కీలక సమావేశాన్ని సోమవారం నిర్వహించనుంది. కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఖరారు ప్రక్రియ చేపట్టనున్నట్లు టీడీపీ నియోజకవర్గ కార్యాలయం వెల్లడించింది. కదిరి పట్టణంలోని పీవీఆర్ గ్రాండ్‌లో ఉదయం 9 గంటల నుంచి 10:30 గంటల వరకు ఈ సమావేశం నిర్వహించనున్నారు. గాండ్లపెంట మండల పరిధిలోని జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పార్టీ తరఫున పోటీ చేయనున్న అభ్యర్థుల ఎంపిక ఈ సమావేశంలో ప్రధాన అజెండాగా ఉండనుంది. ఈ నేపథ్యంలో మండలానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభ్యర్థిత్వం ఆశిస్తున్న నాయకులు సమావేశానికి సకాలంలో హాజరుకావాలని టీడీపీ నియోజకవర్గ కార్యాలయం సూచించింది. అభ్యర్థుల ఖరారుకు సంబంధించిన ఈ సమావేశాన్ని పార్టీ శ్రేణులు ప్రాధాన్యంగా తీసుకోవాలని కోరింది.

## ఎంపీ, ఎమ్మెల్యే, నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన కూటమి పార్టీల మేయర్ అభ్యర్థి



**అనంతపురం, అక్టోబర్ 18: మనం న్యూస్:** అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధిష్టానం ద్వారా ఎంపికైన బీజేపీవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజేష్ యాదవ్ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ , జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, మాజీ మంత్రి, టిడిపి జిల్లా ఎన్నికల పరిశీలకుడు ఏరాసు ప్రతాపరెడ్డి ని అజేష్ కలిశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అజేష్ కి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ భేటీలో ఎన్నికల్లో కూటమి తరఫున అనుసరించాల్సిన ఉమ్మడి వ్యూహాలపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. నగర అభివృద్ధిని కాంక్షిస్తూ, కూటమి శ్రేణులన్నింటినీ సమన్వయం చేసుకుంటూ భారీ మెజార్టీతో విజయం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దిశానిర్దేశం చేశారు. కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తల పూర్తి మద్దతుతో ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తామని మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్ అన్నారు.

## ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీలతో కీలక సమావేశం

**- మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలపై చర్చ**
**- ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష...అక్టోబర్ 19న మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం**

**గోరంట్ల, అక్టోబర్ 18 మనం న్యూస్ :** ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం (అక్టోబర్ 19) మధ్యాహ్నం 3 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఆర్. ప్రకాష్ తెలిపారు. తన అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్), ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించడంతో పాటు, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన అంశాలను సమావేశంలో చర్చించనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా కలకాటి మహేష్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక

**- పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి: రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ యాదవ్**





**ధర్మవరం, అక్టోబర్ 18, మనం న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లా బీసీ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో జిల్లా అధ్యక్షుడు సుద్దల అంజినేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, స్థానిక సంస్థలకు జరుగుతున్న ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బీసీ నాయకులకు మద్దతు తెలపాలని, బీసీ అభ్యర్థుల విజయానికి సంఘం నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీసీ వర్గాల ఐక్యతను చాటుతూ, రాజకీయాలకు అతీతంగా బీసీ అభ్యర్థుల గెలుపునకు సహకరించాలని సూచించారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా మహేష్ కుమార్ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా కలకాటి మహేష్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మహేష్ కుమార్ బీసీ యువతను సంఘటితం చేయడంతో పాటు, బీసీ వర్గాల అభివృద్ధి, హక్కుల సాధన కోసం కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు రాజేష్, బీసీ ఉమ్మడి విద్యార్థి విభాగం అధ్యక్షుడు యువరాజ్‌తో పాటు బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కూటమి అభ్యర్థుల నామినేషన్లు

**- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..**
**- చైర్‌పర్సన్ అభ్యర్థిగా బుట్నా లక్ష్మి తిమ్మరాజు**





**కళ్యాణదుర్గం అక్టోబర్ 18 మనం న్యూస్ :** కళ్యాణదుర్గం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కూటమి అభ్యర్థుల నామినేషన్ల కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి బుట్నా లక్ష్మి తిమ్మరాజుతో పాటు 32 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతో కలిసి అభ్యర్థులు మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని నామినేషన్లు సమర్పించారు. అంతకుముందు పట్టణంలోని వాల్మీకి సర్కిల్‌లో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరాగా, అక్కడి నుంచి ర్యాలీగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. కూటమి శ్రేణుల ఉత్సాహం, నినాదాలతో పట్టణంలో ఎన్నికల సందడి నెలకొంది.

**కూటమి కౌన్సిలర్ అభ్యర్థుల జాబితా..**

1. 1వ వార్డు: నల్లబోతుల కృష్ణమోహన్ -- దొడగట్ట
2. 2వ వార్డు: హెచ్. హనుమంతు -- దొడగట్ట
3. 3వ వార్డు: ఏ. అన్నపూర్ణ -- ఒంటిమిద్ది
4. 4వ వార్డు: వీ. సత్యనారాయణ -- ఒంటిమిద్ది, దేవాదులకొండ
5. 5వ వార్డు: ఊటంకి వెంకటలక్ష్మి -- ముదిగల్లు
6. 6వ వార్డు: బంట్రోతు శైలజ -- ముదిగల్లు
7. 7వ వార్డు: పెంటల వాణి -- పార్వతీనగర్
8. 8వ వార్డు: కొండోజీ సునీత -- మారెంపల్లి ఈస్ట్
9. 9వ వార్డు: పి. గంగరాజు -- మారెంపల్లి వెస్ట్
10. 10వ వార్డు: ఎన్. వెంకటరమణ -- అనంతపురం రోడ్డు నుంచి టీ సర్కిల్ వరకు
11. 11వ వార్డు: తిమ్మరాజమ్మ -- రెవెన్యూ కాలనీ
12. 12వ వార్డు: రేవతి -- విద్యానగర్
13. 13వ వార్డు: గోళ్ల హసీనా బేగం -- గుండ్లప్పదొడ్డి
14. 14వ వార్డు: రామాంజనేయులు -- జయనగర్
15. 15వ వార్డు: నాగమణి -- ఎర్రనేల వీధి
16. 16వ వార్డు: సుగేపల్లి త్రివేణి -- కమ్మాన్ చెట్ల వీధి
17. 17వ వార్డు: సల్ల నవిత -- వడ్డే కాలనీ
18. 18వ వార్డు: అరుణ యాదవ్ -- వడ్డే కాలనీ సచివాలయం నుంచి శంకరప్ప తోట వరకు
19. 19వ వార్డు: పావని -- శంకరప్ప తోట
20. 20వ వార్డు: అచ్చువల్లి అనిత -- ముత్యాలమ్మ గుడి వీధి, సౌత్ స్కూల్ ప్రాంతం
21. 21వ వార్డు: పూజారి ఆశా -- బోయ వీధి, సిద్ధప్ప వంక వీధి
22. 22వ వార్డు: వీటీ శ్వేత -- మేడా వీధి
23. 23వ వార్డు: బాల సోము -- కోట వీధి ఎడమవైపు నుంచి రిజిస్ట్రార్ కార్యాలయం వరకు
24. 24వ వార్డు: ఎస్.పార్వతమ్మ- కోటవీధి కుడివైపు, కన్నెపల్లి రోడ్డు
25. 25వ వార్డు: పూజారి మహేష్ -- రాచప్ప బావి వీధి
26. 26వ వార్డు: ఇమ్రాన్ ఖాన్ -- రాచప్ప బావి వీధి ఎడమవైపు, మారెమ్మ గుడి సమీపం
27. 27వ వార్డు: పూల వెంకటేషులు -- కుమ్మర వీధి, పాత ఎస్సీ కాలనీ
28. 28వ వార్డు: గెల్లి వెంకట కార్తిక్ -- ఉలిగన్న రాము ఇంటి నుంచి గాజుల వీధి, మేడా వీధి కుడివైపు
29. 29వ వార్డు: జె. అన్వర్ బాషా -- గరీబ్ నగర్, పాత మార్కెట్
30. 30వ వార్డు: ఎం. ఈశ్వరమ్మ -- ఎస్సీ కాలనీ
31. 31వ వార్డు: ఇటుకల రామాంజనేయులు -- ఎన్టీఆర్ కాలనీ, గరీబ్ నగర్
32. 32వ వార్డు: బేరీల గోవిందప్ప  గూబనపల్లికూటమి అభ్యర్థుల నామినేషన్లతో కళ్యాణదుర్గం మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి మరింత ఊపొచ్చింది. రానున్న ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా కూటమి నాయకులు, కార్యకర్తలు సమాయత్తమవుతున్నారు.

## భక్తి పారవశ్యంలో చౌడేశ్వరి అమ్మవారి దుర్గాష్టమి వేడుకలు

**- మంగళవాయిద్యాలు.. కలశ ఊరేగింపు.. అడుగడుగునా అమ్మవారికి నీరాజనాలు**
**-- ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప.. వేలాదిగా తరలివచ్చిన భక్తజనం**







**గోరంట్ల, అక్టోబర్ 18 మనం న్యూస్:** శరన్నవ రాత్రుల పవిత్ర వేళ.. అమ్మవారి నామస్మరణతో గోరంట్ల పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఏటా ఆనవాయితీగా దేవాంగ కులస్తులు నిర్వహించే కులదేవత శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దుర్గాష్టమి వేడుకలు ఈ ఏడాది కూడా భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. చౌడేశ్వరి కాలనీలో ఆదివారం నిర్వహించిన ఈ ఉత్సవాలకు భక్తులు వేలాదిగా తరలిరావడంతో పండుగ వాతావరణం నెలకొంది. చిత్రావతి నది ఒడ్డున ఉన్న ఏటి గంగమ్మ దేవాలయం వద్ద ఉదయం అమ్మవారి కలశాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి కలశాన్ని తలపై ధరించి, ఖడ్గ పద్యాలు పఠిస్తూ భక్తులు చేపట్టిన ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మంగళవాయిద్యాల నడుమ చిత్రావతి నది ఒడ్డు నుంచి పట్టణ ప్రధాన రహదారి మీదుగా సాగిన ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. మార్గమధ్యంలో భక్తులు పసుపు, కుంకుమలు సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోరంట్ల మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, కెంపుల లక్ష్మన్న కుటుంబ సభ్యులతో పాటు దేవాంగ కుల పెద్దలు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. చౌడేశ్వరి కాలనీలోని పలు ప్రాంతాల్లో అమ్మవారికి అడుగడుగునా హారతులు, పూజలతో స్వాగతం పలికారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న చౌడేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద కలశాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న కల్యాణ మండపంలో సమావేశం ఏర్పాటు చేయగా, ఆలయ అభివృద్ధి కోసం పలువురు దాతలు నగదు రూపంలో విరాళాలు అందజేశారు. ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు వేలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తుల రాకతో చౌడేశ్వరి కాలనీ ఆధ్యాత్మిక సందడితో కళకళలాడింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా నిర్వహించే దుర్గాష్టమి వేడుకలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, దేవాంగ కుల పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దసరా కానుకలు పంపిణీ



**ఓబుల దేవర చెరువు అక్టోబర్ 18 మనంన్యూస్:** మండలంలోని కొండకమర్ల గ్రామంలో దసరా పండుగను పురస్కరించుకుని గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు సేవ నందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు దసరా కానుకగా నూతన వస్త్రాలు, మిఠాయి బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు అల్లాబకాష్ (మాజీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్),ఇస్మాయిల్ అజాద్ (మాజీ ఎంపీపీ)అబ్దుల్ రూవూఫ్ (మాజీ సింగల్ విండో డైరెక్టర్)కోటబజార్ భాస్కర్, శ్రీనివాసులు (శేషయ్య గారి పల్లి), బడిసిన్ సురేష్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## భారీ ర్యాలీతో వైఎస్ఆర్సిపి చైర్మన్ అభ్యర్థి ఎన్ వెంకటలక్ష్మి నామినేషన్ దాఖలు

**గుంతకల్లు ,అక్టోబర్ 19 మనం న్యూస్ :** వైయస్సార్సీపి చైర్మన్ అభ్యర్థి ఎన్ వెంకటలక్ష్మి ఆదివారం తన నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు ఆమె ఇంటి నుంచి భారీ ర్యాలీతో మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు వేలాది మంది వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు ఆమె తనయుడు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్. గాదిలింగేశ్వర్ బాబు, మాజీ చైర్మన్ రామలింగ,భవానీలతో పాటు, పామిడి వీరాంజనేయులు కూడా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ఖరారుకు నేడు టీడీపీ కీలక సమావేశం

**- కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు**
**- ఉదయం 9 గంటలకు కదిరి పీవీఆర్ గ్రాండ్‌లో సమావేశం**

**గాండ్లపెంట, అక్టోబర్ 19 (మనం న్యూస్):** గాండ్లపెంట మండలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపికకు సంబంధించి తెలుగుదేశం పార్టీ కీలక సమావేశాన్ని సోమవారం నిర్వహించనుంది. కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఖరారు ప్రక్రియ చేపట్టనున్నట్లు టీడీపీ నియోజకవర్గ కార్యాలయం వెల్లడించింది.కదిరి పట్టణంలోని పీవీఆర్ గ్రాండ్‌లో ఉదయం 9 గంటల నుంచి 10:30 గంటల వరకు ఈ సమావేశం నిర్వహించనున్నారు. గాండ్లపెంట మండల పరిధిలోని జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పార్టీ తరపున పోటీ చేయనున్న అభ్యర్థుల ఎంపిక ఈ సమావేశంలో ప్రధాన అజెండాగా ఉండనుంది.ఈ నేపథ్యంలో మండలానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభ్యర్థిత్వం ఆశిస్తున్న నాయకులు సమావేశానికి సకాలంలో హాజరుకావాలని టీడీపీ నియోజకవర్గ కార్యాలయం సూచించింది. అభ్యర్థుల ఖరారుకు సంబంధించిన ఈ సమావేశాన్ని పార్టీ శ్రేణులు ప్రాధాన్యంగా తీసుకోవాలని కోరింది.

## భారీ ర్యాలీతో నామినేషన్ వేసిన టిడిపి చైర్మన్ అభ్యర్థి యశోద




**గుంతకల్లు, అక్టోబర్ 19 మనం న్యూస్ :** టిడిపి చైర్మన్ అభ్యర్థి యశోద తన ఇంటి నుంచి భారీ ర్యాలీతో ఆదివారం 11 గంటలకు బయలుదేరారు వేలాదిమంది అభిమానులు శ్రేయోభిలాషుల్లో మధ్య కులాలంగా ఈ ర్యాలీ మున్సిపల్ కార్యాలయ ఆవరణ వద్దకు చేరుకుంది. అనంతరము ఆమె మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు.

## ఎన్నికల వేళ అప్రమత్తం.. మలపనగుడిలో పోలీసుల ఫుట్ పెట్రోలింగ్

**-శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు -- ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి హెచ్చరిక**



**డి. హీరేహాళ్ అక్టోబర్ 18, మనం న్యూస్:** రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అప్రమత్తమయ్యారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డి. హిరేహాల్ పోలీస్‌స్టేషన్ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మలపనగుడి గ్రామంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు, ఘర్షణలకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని పోలీసులు సూచించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలను పాటిస్తూ, ఎలాంటి ప్రలోభాలకు లేదా ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.



గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి కోరారు.

## నాయకులకు పదవుల ఆరాటం.. ప్రజలకు తాగునీటి పోరాటం!

**- బోర్లు, పైపులైన్లు ఉన్నా నీటి కష్టాలు.. నెల రోజులుగా ప్రజల నిరీక్షణ!**
**- రూ.3.15 కోట్ల జల్ జీవన్ మిషన్ పనులు ఎప్పటికి ప్రారంభం?**
**- ట్యాంకర్లే దిక్కు.. కుళాయిల్లో నీరు ఏదీ? గోరంట్ల ప్రజల ప్రశ్న!**

**గోరంట్ల, అక్టోబర్ 18, మనం న్యూస్:** ఎన్నికల వేళ హామీల హోరు.. గోరంట్లలో మాత్రం తాగునీటి కోసం ప్రజల అగచాట్లు! బోర్లు ఉన్నాయి.. పైపులైన్లు ఉన్నాయి.. నీటి ట్యాంకులూ ఉన్నాయి.. అయినా ఇళ్లలోని ఖాళీ బిందెలు నిండే పరిస్థితి లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల రోజులుగా తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో కొన్ని ప్రాంతాల ప్రజలు ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోందని చెబుతున్నారు. ఒకవైపు నీటి కోసం నిరీక్షణ.. మరోవైపు శాశ్వత పరిష్కారం చూపాల్సిన పథకం పనుల్లో జాప్యం.. వెరసి గోరంట్ల ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు.పట్టణంలో నీటి వనరులు, పైపులైన్లు అందుబాటులో ఉన్నప్పటికీ అన్ని ప్రాంతాలకు సక్రమంగా నీరు అందడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కుళాయిలకు మోటార్లు బిగించి నీటిని తోడుకుంటుండటంతో పైపులైన్ల చివరి ఇళ్లకు సరిపడా నీరు చేరడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో కొందరి ఇళ్లలో నీరు అందుతుండగా, మరికొందరు మాత్రం బిందెలతో నీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. నీటి సరఫరాలో అసలు సమస్య ఎక్కడ ఉంది? బోర్ల పనితీరులోనా.. పైపులైన్ల నిర్వహణలోనా.. సరఫరా పర్యవేక్షణలోనా? అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితిని వెల్లడించాల్సిన అవసరం ఉంది. గోరంట్ల పట్టణ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో జల్ జీవన్ మిషన్ కింద సుమారు రూ.3.15 కోట్లతో పనులు చేపట్టేందుకు టెండర్ ప్రక్రియ పూర్తయినట్లు గతంలో సమాచారం వెలువడింది. ఈ పథకంలో భాగంగా సుమారు 3.5 కిలోమీటర్ల మేర పైపులైన్ ఏర్పాటు చేయడంతో పాటు చౌడేశ్వరి కాలనీ, టీటీడీ కల్యాణ మండపం ప్రాంతం, వినాయకనగర్ ప్రాంతాల్లో మూడు ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించి ఇళ్లకు కుళాయి కనెక్షన్లు అందించాల్సి ఉంది. అయితే గతంలో వెల్లడైన వివరాల ప్రకారం, టెండర్లు పూర్తయినా పనులు ప్రారంభం కావడంలో జాప్యం చోటుచేసుకుంది.



ట్యాంకుల నిర్మాణానికి అవసరమైన స్థలాల కేటాయింపులో సమస్యలు ఉన్నట్లు సమాచారం. ఈ పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో సంబంధిత అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది. ఒకవైపు తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు శాశ్వత పరిష్కారం కోసం చేపట్టాల్సిన పనులు ఆలస్యం కావడంపై పట్టణంలో ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. నీటి సరఫరా వేళలను క్రమబద్ధీకరించడం, మోటార్ల వినియోగంపై పర్యవేక్షణ చేపట్టడం, చివరి ఇళ్లకూ సమానంగా నీరు అందేలా చూడటం తక్షణ అవసరంగా మారింది. అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని అందించడంతో పాటు, నిలిచిపోయిన పనులకు ఉన్న అడ్డంకులను తొలగించి జల్ జీవన్ మిషన్ పనులను వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజలకు తాగునీరు అందించడం అదనపు సౌకర్యం కాదు.. కనీస అవసరం. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో స్పందించి గోరంట్లలో నెలకొన్న నీటి సమస్యకు తాత్కాలిక ఉపశమనంతో పాటు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. పదవుల కోసం పోటీ పడే సమయం మాత్రమే కాదు.. ప్రజల దాహం తీర్చేందుకు బాధ్యతగా పనిచేయాల్సిన సమయం కూడా ఇదే! గోరంట్ల ప్రజల ప్రశ్న ఒక్కటే.. బోర్లు ఉన్నాయి, పైపులైన్లు ఉన్నాయి, కోట్లాది రూపాయల పథకం కూడా ఉంది.. మరి ఇంటింటికీ తాగునీరు అందేదెప్పుడు?

## టిడిపి పట్టణ అధ్యక్ష పదవికి రాజీనామా ఇండిపెండెంట్గా బరిలోకి దిగుతా గుణశేఖర్

**గుంతకల్లు ,అక్టోబర్ 22 మనం న్యూస్ :** మా కుటుంబానికి చైర్మన్ సీటు రాకుండా చేసి చివరి నిమిషంలో గౌడ్ కుటుంబానికి చైర్మన్ సీట్ ఇవ్వడం ఎంతవరకు సంజసమని పట్టణ టిడిపి అధ్యక్షుడు గుణశేఖర్ ప్రశ్నించారు. అందుకు నిరసిస్తూ పట్టణ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి ఇండిపెండెంట్గా బరిలోకి దిగుతామని ఆయన పేర్కొన్నారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ తన తండ్రి మాజీ చైర్మన్ ముక్కన్న గౌడ కుటుంబానికి ఎన్నో త్యాగాలు చేశారని తనకు వచ్చిన ఎమ్మెల్యే అవకాశాన్ని వద్దని గౌడు కుటుంబానికి ఇచ్చారని ఆరోపించారు. తన తండ్రి మరనాతనము వారు కనీసం మా కుటుంబానికి కౌన్సిలర్ సీటు కూడా ఇవ్వలేదని అలాంటి వారికి చైర్మన్ సీట్ ఇవ్వడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. వారికి పది మాత్రమే ముఖ్యమని ఇతరులు వారు ఏమాత్రం పట్టించుకోరు అన్నారు. అదే గుమ్మనూరు జయరాం గుంతకల్ కు వచ్చిన వెంటనే తనకు పట్టణ అధ్యక్ష పదవి అప్పచెప్పారని కొన్ని సంవత్సరాలు పాటు తన తండ్రి గౌడ్ కుటుంబానికి ఇంటికి త్యాగాలు చేసిన వారు మా కుటుంబాన్ని పట్టించుకోకపోవడం అందరికి తెలిసిందే అన్నారు. తన తండ్రి నుంచి ఇప్పటివరకు తమ కుటుంబం అంతా తెలుగుదేశం పార్టీలను కొనసాగున్నామని పార్టీ కోసం ఎన్నో పోరాటాలు చేశామన్నారు. అయినప్పటికీ చివరి నిమిషంలో తన మరదలుకు



రావలసిన చైర్మన్ సీటు గౌడ్ కుటుంబానికి వెళ్లిపోయిందని . గత అసెంబ్లీ ఎన్నికల్లో గౌడు కుటుంబానికి సీటు రాకున్నందుకు వారు చంద్రబాబు నాయుడు చిత్రపటాన్ని చెప్పులతో దాడి చేసిన సంగతి రాష్ట్ర ప్రజలకు తెలుసు అన్నారు అలాంటి వారికి సీటు కేటాయించడం ఎంతవరకు సబమని ఆయన ప్రశ్నించారు.అందుకు నిరసిస్తూ తాను పట్టణ అధ్యక్ష పదవి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. చంద్రబాబు నాయుడు ఫోటోలు తన తండ్రి ముక్క అన్న ఫోటోలు పెట్టుకుని ఇండిపెండెంట్గా తాము బరిలో నిలబడతామన్నారు.

## ప్రజాస్వామ్యానికి పునాది.. స్థానిక సంస్థ ఎన్నికలు

**-ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.**
**-నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.**
**- వివిధ రాజకీయ పార్టీల నాయకులుకు అవగాహన.**

**కుందుర్పి, అక్టోబర్ 18 (మనం న్యూస్):** ప్రజాస్వామ్యానికి పునాది స్థానిక సంస్థలు ఎన్నికలు అని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె, నాగలింగేశ్వర రెడ్డి ,ఎఆర్ఓ , ఎంపిడిఓ లక్ష్మిశంకర్ లుఅన్నారు. రాష్ట్ర వున్నత స్థాయి ఎన్నికల అధికారులు ఆదేశాలు మేరకు స్థానిక ఎన్నికల నిబంధనలను అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మండల స్పెషల్ అధికారి కె. నాగేశ్వర రెడ్డి హెచ్చరించారు. ఆదివారం కుందుర్పి మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎన్నిక నియామవళి ఏర్పాట్లు పైన అత్యవసరంగా ఆదివారం ఆయన ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీలో నిలిచే అభ్యర్థులు అనుసరించవలసిన విధి,విధానాల గురించి క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.



**అధికారి సూచనలు:** అభ్యర్థులు నామినేషన్ నుంచి ఎన్నిక, కౌంటింగ్, తుది ఫలితాలు వెలువడే వరకు అభ్యర్థులందరూ ఎన్నికల అధికారులకు సహకరించాలిని కోరారు. ఓటర్లను ప్రభావితం చేసే కార్యక్రమాలు చేయవద్దుని సూచించారు. ఇతరులపై దౌర్జన్యానికి పాల్పడటం, బెదిరింపులకు దిగడం ఎన్నికల నియమావళి ఉల్లంఘున కిందకు వస్తుందని ఆయన గుర్తు చేశారు.అభ్యర్థుల బయోడేటా, అఫిడవిట్ ను ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం సిద్ధం చేసుకోవాలిని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో కార్యదర్శి, ఎల్లక్క, ఎంపీడీవో, ఏఆర్వో లక్ష్మి శంకర్, డిప్యూటీ ఎంపీడీవో, నరసయ్య, అధికారులు, పలు రాజకీయ పార్టీల ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి తోడవ్వండి - టీడీపీ అభ్యర్థిని గెలిపించండి

-టీడీపీ చైర్‌పర్సన్ అభ్యర్థి మార్పుపై ఎమ్మెల్యే కందికుంట స్పష్టత
టీడీపీ చైర్ పర్సన్ అభ్యర్థి అర్షియా భాను గెలిపించండి
పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకే అభ్యర్థి మార్పు



**కదిరి, అక్టోబర్ 18 మనంన్యూస్:** కదిరి మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి మార్పుపై కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదివారం స్పష్టత నిచ్చారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకే అభ్యర్థి మార్పు జరిగిందని, ఈ విషయంలో పార్టీ శ్రేణులు, ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని ఆయన వివరించారు. పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ డైమండ్ ఇర్ఫాన్ మనస్ఫూర్తిగా సహకరించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ ఐక్యత, క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ నాయకులు, కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. కదిరి మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా టీడీపీ తరఫున అర్షియా బాను పేరును ప్రకటించిన నేపథ్యంలో, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కోరారు. అభ్యర్థి మార్పుపై అనవసర చర్చలకు తావివ్వకుండా, పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ ఎన్నికల ప్రక్రియలో సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అఖండ విజయం సాధిస్తుంది



**గుంతకల్లు, అక్టోబర్ 19 మనంన్యూస్ :** ఈనెల 28 జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అఖండ విజయం సాధిస్తుందని టిడిపి జిల్లా నాయకులు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ జిల్లా టిడిపి అధ్యక్షుడు పూల నాగరాజు, పరిశీలకుడు ప్రతాపరెడ్డి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం లు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుత్తిలో 32 వార్డులకు గాను 25 వార్డులు ఏకగ్రీవంగా గెలిచామన్నారు. కూడా ఇదే పరిస్థితి ఉందని రాష్ట్రవ్యాప్తంగా కూటమి అఖండ విజయం సాధిస్తుందన్నారు.

# స్వతంత్ర అభ్యర్థి ఎన్. గణేష్ కుమార్ కౌన్సిలర్గా నామినేషన్ దాఖలు



**హిందూపురం (మనంన్యూస్)అక్టోబరు 18:** హిందూపురం మున్సిపాలిటీ 29 వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా ఎన్ .గణేష్ కుమార్ తన నామినేషన్ ను దాఖలు చేశారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్ లో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా గణేష్ కుమార్ మాట్లాడుతూ ఆ వార్డు సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని వార్డు ప్రజలకు న్యాయం చేస్తానని పేర్కొన్నారు. 29 వ వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించి వార్డు సభ్యులుగా గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. కౌన్సిలర్గా ఎన్నికైన తక్షణమే ప్రతినిత్యం వార్డ్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అంతే కాకుండా వార్డులోని సమస్యలను ప్రభుత్వాధికారులకు తెలియజేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు.

# పురం కాంగ్రెస్ చైర్మన్ అభ్యర్థిగా అమానుల్లా నామినేషన్

- కాంగ్రెస్ తరఫున 12 మంది కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్లు

**హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 18:** హిందూపురం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ చివరి రోజు ఆదివారం జోరందుకుంది. ఈ నెల 28న జరగనున్న ఎన్నికలకు వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరఫున మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా అమానుల్లా నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు కాంగ్రెస్ తరఫున 12 మంది కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు.మున్సిపల్ కార్యాలయం, ఎంజీఎం మున్సిపల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నామినేషన్ కేంద్రానికి చేరుకున్న అమానుల్లా ఎన్నికల అధికారులకు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా అమానుల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకం ఉంచి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా అవకాశం కల్పించడం సంతోషంగా ఉందని, పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 2029లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, వైఎస్సార్‌సీపీ రాజకీయాలపై ప్రజలు విసుగు చెందారని ఆయన ఆరోపించారు. దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. హిందూపురం పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానన్నారు. ప్రజలు తనను ఆదరించి గెలిపిస్తే మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. టిడిపిలో ఉన్న మోడల్ కాలనీ-2 మాజీ కౌన్సిలర్ రహమత్ బి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది.





# ఎన్నికల వేళ అలర్ట్.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

- శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక నిఘా.. ప్రశాంత ఎన్నికలే లక్ష్యం
- ర్యాలీలు, సభలకు ముందస్తు అనుమతి తప్పనిసరి.. సోషల్ మీడియా పోస్టులపైనా నిఘా
-శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ స్పష్టీకరణ



**పుట్టపర్తి అక్టోబర్ 18, మనం న్యూస్:**ఎన్నికల వేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ స్పష్టం చేశారు. జిల్లాలో మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ప్రజల భద్రతకు, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అమలులో ఉన్న 30 పోలీస్ యాక్ట్, 144 సెక్షన్ ఆంక్షలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, బహిరంగ సభలు నిర్వహించరాదని ఎస్పీ పేర్కొన్నారు. అమలులో ఉన్న ఆంక్షలకు విరుద్ధంగా నలుగురికి మించి గుమిగూడకూడదని, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు చట్ట నిబంధనలను గౌరవించాలని సూచించారు. ఎన్నికల సమయంలో వ్యక్తిగత విభేదాలు, రాజకీయ వైరుధ్యాలతో ఘర్షణలకు దిగకుండా సంయమనం పాటించాలని కోరారు.ఎన్నికల సమయంలో సోషల్ మీడియా వేదికగా విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, వివాదాలకు దారితీసే సందేశాలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రచారాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ప్రజల్లో ఉద్రిక్తతలు సృష్టించేలా వ్యవహరించినా, అమలులో ఉన్న ఆంక్షలను ఉల్లంఘించినా సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి నిర్ధారణ లేని సమాచారాన్ని ప్రచారం చేయకుండా, సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం వంటి చర్యలకు ఎవరూ పాల్పడరాదని ఎస్పీ స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎస్పీ పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా రాజకీయ నాయకులు, ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ప్రజల భద్రత, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, శాంతికి విఘాతం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

# పార్టీకి సమష్టిగా పని చేయండి

- కార్యకర్తలకు అండగా మేముంటాం
- వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు డాక్టర్ బత్తల హరిప్రసాద్



**కదిరి అర్బన్ న్ అక్టోబర్ 18 మనం న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి వైసిపి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు రాయదుర్గం నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ తెలిపారు. ఆదివారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ మక్బూల్ అహ్మద్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కదిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థుల విజయానికి తోడ్పడాలని ఆయన తెలిపారు. కదిరి నియోజకవర్గం నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున శ్రీ సత్యసాయి జిల్లా జడ్పీ చైర్మన్ అభ్యర్థిగా వజ్ర భాస్కర్ రెడ్డి పేరునుపార్టీ నియమించిందని అతని గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషిచేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి బహుమతిగా అందజేయాలని ఆయన తెలిపారు. వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మక్బుల్ అహ్మద్ మాట్లాడుతూ కదిరి నియోజకవర్గం లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచులు అందరిని ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ మాక్బుల్ అహ్మద్ ,మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా , వైసిపి రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు వజ్ర భాస్కర్ రెడ్డి మున్సిపల్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి లింగాల కృపాకర్ రెడ్డి లోకేశ్వర్ రెడ్డి మరియు మండల కన్వీనర్లు, మాజీ జడ్పిటిసి , ఎంపిపి ఎంపిటిసి, సర్పంచులు , నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురం మున్సిపల్ చైర్ పర్సన్ గా

# వైకాపా అభ్యర్థి ఎన్.ఏ. శివకుమార్ నామినేషన్ దాఖలు

**హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 18:** హిందూపురం మున్సిపల్ చైర్పర్సన్ అభ్యర్థిగా వైకాపా తరపున తమ నామినేషన్ ను ఎన్ ఏ శివకుమార్ ఆదివారం దాఖలు చేశారు. ఎంజీఎం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కౌంటర్ లో ఆయన తమ నామినేషన్ ను ఎన్నికల అధికారి వి. మల్లికార్జున మరియు ఎన్నికల సిబ్బందికి సమర్పించారు. ఈ సందర్భంగా ఎన్ ఎ శివకుమార్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున హిందూపురం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. ఈ అవకాశం కల్పించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన రెడ్డికి ,జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీకు, హిందూపురం ఇంచార్జ్ దీపికమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాన్నారు.నేను గత పది సంవత్సరాలుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి,





రెండుసార్లు కౌన్సిలర్గా, ఫ్లోర్ లీడర్ గా పనిచేసిన అనుభవం వుండడం ఈ అవకాశాన్ని కల్పించిందన్నారు.హిందూపురం మున్సిపాలిటీలో సమస్యల పట్ల అవగాహన ఉంది.అభివృద్ధి ఎలా చేయాలో నాకు బాగా తెలుసు. రాబో ఎన్నికలలో ఓటర్లు ఓట్లేసి ఆశీర్వదిస్తారని నమ్మకం ఉంది. అధికారులతో సమన్వయం చేసుకొని హిందూపురం అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ఇదివరలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బోయ సామాజిక వర్గానికి చైర్మన్ పదవి ఇచ్చిందన్నారు. ప్రస్తుతం కురుబ సామాజిక వర్గానికి చైర్మన్ అభ్యర్థి స్థానం కల్పించడంతో వైకాపా బడుగు బలహీన వర్గాల పైన ఎంత అభిమానం ఉందో అర్థమవుతుందన్నారు. వైకాపా ఎప్పటికీ పేద బడుగు బలహీన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పురం ప్రజలు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని హృదయపూర్వక కోరుతున్నాను అన్నారు. ఆయన వెంట బలరాంరెడ్డి, ఇందాద్ ,నాగరాజు, జనార్ధన్, మహేష్ ఉన్నారు.

# ముగిసిన నామినేషన్ల ఘట్టం




**-- అనంతలో మేయర్ పదవికి 29 నామినేషన్లు**
**-- 62 డివిజన్లకు 440 నామినేషన్ల స్వీకరణ**

**అనంతపురం, అక్టోబర్ 18: మనం న్యూస్ :** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026కు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ 16-10-2026 నుండి 18-10-2026 వరకు నిర్వహించబడి, ఈరోజుతో ముగిసింది. ఈ ఎన్నికలలో భాగంగా అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో మేయర్ పదవికి మొత్తం 29 నామినేషన్లు స్వీకరించడం జరిగింది. అదేవిధంగా, నగరపాలక సంస్థ పరిధిలోని 62 డివిజన్లకు సంబంధించి మొత్తం 440 నామినేషన్లు స్వీకరించడం జరిగింది.

**-- మేయర్ పదవికి పార్టీల వారీగా నామినేషన్ల వివరాలు**

1.బహుజన్ సమాజ్ పార్టీ (బి.ఎస్.పి) -- 1
2.భారతీయ జనతా పార్టీ -- 4
3.ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ -- 3
4.తెలుగుదేశం పార్టీ -- 1
5.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ -- 3
6.ఇతర పార్టీలు -- 4
(నవతరం పార్టీ -- 3,
ఆమ్ ఆద్మీ పార్టీ -- 1)
7.స్వతంత్రులు -- 13
-- మొత్తం నామినేషన్లు: 29

-- 62 డివిజన్లకు పార్టీల వారీగా నామినేషన్ల వివరాలు

1.బహుజన్ సమాజ్ పార్టీ (బి.ఎస్.పి) -- 2
2.భారతీయ జనతా పార్టీ -- 15
3.భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ) -- 3
4.భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) (సి.పి.ఎం) -- 3
5.ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ -- 3
6.తెలుగుదేశం పార్టీ -- 197
7.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ -- 161
8.జనసేన పార్టీ -- 24, 9. స్వతంత్రులు -- 32
-- మొత్తం నామినేషన్లు: 440

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026లో భాగంగా మేయర్ పదవికి, అలాగే 62 డివిజన్లకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత రావు వెల్లడించారు.

## నేడు హిందూపురం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పరిశీలన

**- ఉదయం 11 గంటల నుంచి స్క్రూటినీ ప్రక్రియ**




**హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 18:** హిందూపురం మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాల పరిశీలన (స్క్రూటినీ) సోమవారం నిర్వహించనున్నట్లు సహాయ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 19న ఈ ప్రక్రియ చేపట్టనున్నారు.అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలను సంబంధిత ఎన్నికల అధికారులు పరిశీలిస్తారు. నామినేషన్ పత్రాల్లో పేర్కొన్న వివరాలు, అభ్యర్థుల అర్హతలు, అవసరమైన ధ్రువపత్రాలతో పాటు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్లు ఉన్నాయా లేదా అనే అంశాలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు. ఉదయం 11 గంటల నుంచి సంబంధిత ఎన్నికల అధికారి జారీ చేసిన నోటీసులో పేర్కొన్న సమయం ప్రకారం నామినేషన్ల పరిశీలన కొనసాగుతుందని అధికారులు తెలిపారు. స్క్రూటినీ సమయంలో అభ్యర్థులు లేదా వారి అధీకృత ప్రతినిధులు సంబంధిత ఎన్నికల అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉండాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అభ్యర్థులందరూ ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని అధికారులు కోరారు.

## గోరంట్ల ఎంపీపీగా నిమ్మల చంద్రశేఖర్‌కు అవకాశం కల్పించాలి

**- మంత్రి సవితను కలిసి విజ్ఞప్తి చేసిన మాజీ ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు**

**గోరంట్ల, అక్టోబర్ 18, మనం న్యూస్:** గోరంట్ల మండల పరిషత్ అధ్యక్షుడిగా (ఎంపీపీ) మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్‌కు అవకాశం కల్పించాలని కోరుతూ పలువురు టీడీపీ నాయకులు మంత్రి సవితను కలిసి విజ్ఞప్తి చేశారు. మండల స్థాయిలో ఎంపీపీ పదవికి చంద్రశేఖర్‌కు అవకాశం కల్పించేలా పరిశీలించాలని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గోరంట్ల మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్‌తో పాటు మాజీ ఎంపీటీసీ హంపయ్య, మాజీ వార్డు సభ్యులు ఓబులప్ప, నాగరాజు, పట్టాభి, జౌళి కిష్టప్ప తదితర టీడీపీ నాయకులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా నిమ్మల చంద్రశేఖర్‌కు ఎంపీపీగా అవకాశం కల్పించాలని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వీరి విజ్ఞప్తిపై పార్టీ నాయకత్వం తీసుకునే నిర్ణయం ఎలా ఉంటుందో వేచి చూడాలి.



## టిడిపి చైర్మన్అభ్యర్థిగా అర్షియా భాను

**- వైసిపి చైర్మన్ అభ్యర్థిగా అత్తర్ చాంద్ బాషా కుమార్తె ఆలియా అంజుమ్ నామినేషన్**





**కదిరి అర్బన్ అక్టోబర్ 18 మనం న్యూస్:** కదిరి మున్సిపల టిడిపి చైర్మన్ అభ్యర్థిగా ఇలాహి జ్యువెలర్స్ యజమాని ఫారుక్ భార్య అర్షియా భాను నామినేషన్ వేశారు. కదిరి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా కుమార్తె ఆలియా అంజుమ్ ఆదివారం మరోనామినేషన్ వేశారు. ఆదివారంతో నామినేషన్ గడువు ముగియడంతో టిడిపి వైసిపి అభ్యర్థులు తమ వార్డు కౌన్సిలర్లు చైర్మన్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నేడు నామినేషన్ల పర్వం ముగియడంతో కదిరి మున్సిపల్ కౌన్సిలర్లు అభ్యర్థులు ప్రతి వార్డులో నామినేషన్ లు వేయడం జరిగింది. టిడిపి వైసిపి పార్టీలతో పాటు బిజెపి జనసేన కాంగ్రెస్ పార్టీలు కొన్ని వార్డులకు కౌన్సిలర్లతోపాటు చైర్మన్ అభ్యర్థులుగా నామినేషన్ వేశారు. సోమవారం నామినేషన్ పరిశీలన ఉంటుందని ఎన్నికల అధికారులు తెలిపారు.

## ఉపాధ్యాయుడిపై దాడి.. నగదు, మొబైల్‌తో పాటు విలువైన రికార్డుల అపహరణ

**- ప్రమాదం జరిగినట్లు నాటకం..కాపాడేందుకు వెళ్లిన టీచర్‌పై ఒక్కసారిగా దాడి!**
**- ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తుల నిర్వాకం.. పోలీసులకు బాధితుడి ఫిర్యాదు**



**గోరంట్ల, అక్టోబర్ 18 మనం న్యూస్:** గోరంట్ల పట్టణ సమీపంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి నగదు, మొబైల్ ఫోన్‌తో పాటు విలువైన రికార్డులను అపహరించిన ఘటన కలకలం రేపింది. ప్రమాదంలో ఉన్నట్లు నటిస్తూ ఉపాధ్యాయుడిని దగ్గరకు రప్పించి, ఒక్కసారిగా దాడికి పాల్పడినట్లు బాధితుడు తెలిపాడు. ఈ ఘటనతో స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతోంది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. గోరంట్ల మండలం బూగానపల్లి గ్రామానికి చెందిన బోయ వెంకటేష్, ఇదే మండలంలోని కాలెకుంటపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని బృందావనం కాలనీలో నివాసం ఉంటున్న ఆయన ఆదివారం సాయంత్రం తన ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి బయలుదేరారు. ఈ క్రమంలో గుమ్మయ్యగారిపల్లి నాలుగు రోడ్ల కూడలి సమీపానికి చేరుకోగానే, వెనుక నుంచి మరో ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు వచ్చారు. తమ వాహనం ప్రమాదానికి గురైనట్లు నటిస్తూ కిందపడబోతున్నట్లు వ్యవహరించినట్లు వెంకటేష్ పేర్కొన్నారు. వారిని కాపాడేందుకు ప్రయత్నించిన సమయంలో తనపై ఒక్కసారిగా దాడి చేసి, తన వద్ద ఉన్న నగదు, మొబైల్ ఫోన్, బ్యాంకు ఏటీఎం కార్డు, ఇతర విలువైన రికార్డులను లాక్కొని పరారైనట్లు బాధితుడు వాపోయాడు. దాడిలో గాయపడిన వెంకటేష్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టగా, దాడికి పాల్పడిన వ్యక్తులు ఎవరు? అపహరించిన వస్తువులు ఎక్కడ ఉన్నాయి? అనే విషయాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. పట్టణ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## 28 వ వార్డు టిడిపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన గుత్తి యాస్మిన్

**గుంతకల్లు, అక్టోబర్ 19 మనం న్యూస్ :** 28 వ వార్డు టిడిపి కౌన్సిలర్ అభ్యర్థిగా గుత్తి యాస్మిన్ మున్సిపల్ కార్యాలయంలో తమ నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు పట్టణంలో ర్యాలీగా కార్యాలయానికి వచ్చారు.

**ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల ప్రక్రియ**
**238 నామినేషన్లు దాఖలు**

గుంతకల్ మున్సిపాలిటీ లో నామినేషన్ల ప్రక్రియ ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. . ఇందులో వార్డు మెంబర్లు అభ్యర్థులు 236మంది నామినేషన్లు దాఖలు చేశారు.12 మంది చైర్మన్ కు నామినేషన్ దాఖలు చేశారు. ఇందులో టిడిపి 104, వైయస్సార్సీపి 55, బిజెపి 7, సిపిఎం 6, సిపిఐ 3, జనసేన 6, కాంగ్రెస్ 3, బి ఎస్ పి 3, ఇండిపెండెంట్ లు 38, చైర్ పర్సన్ కు నామినేషన్ దాఖలు చేసిన టిడిపి 6, వైఎస్ఆర్పిపి 3, కాంగ్రెస్ 2, బి ఎస్ పి 1, నామినేషన్లను దాఖలు చేశారు.



## ఎన్నికల్లో హింసకు పాల్పడవద్దు

**- ప్రశాంత ఎన్నికలకు సహకరించండి: కదిరి పట్టణ సి.ఐ**

**కదిరి, అక్టోబర్18మనంన్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్.పి. ఎస్. సతీష్ కుమార్, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు, కదిరి డి.ఎస్.పి. శివనారాయణ స్వామి పర్యవేక్షణలోకదిరి పట్టణ ఇన్‌స్పెక్టర్ బి. వెంకటేశ్వర్లు కదిరి రూరల్ అప్‌గ్రేడెడ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ తో కలిసి ఆదివారం కుటాగుల్ల రౌఫూఫ్ కాలనీ ప్రాంతాన్ని సందర్శించి, స్థానిక ప్రజలతో వీధి కూడలి సమావేశం (స్ట్రీట్ కార్నర్ మీటింగ్) నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ. మాట్లాడుతూ:-రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఎవరూ గొడవలు, ఘర్షణలు, హింసాత్మక చర్యలకు పాల్పడవద్దని, ఇతరుల ప్రలోభాలకు, రెచ్చగొట్టే మాటలకు లోను కావద్దని సూచించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు భంగం కలిగించినా అలాంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టవద్దని, అనుమానాస్పద వ్యక్తులు లేదా అసాంఘిక కార్యకలాపాల గురించి సమాచారం ఉంటే వెంటనే డయల్ 112 కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి పౌరుడు నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కదిరి పట్టణ మరియు రూరల్ పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

